సర్వే పత్రాల పరిశీలన

సోమేశ్వర్‌లో ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వే పత్రాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ రూరల్, నవంబర్ 13 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఎన్యుమరేటర్లకు సూచించారు. మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో చేపడుతున్న సర్వేను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమరేటర్లు చేపడుతున్న సర్వే పత్రాలను పరిశీలించారు. సర్వేలో తలెత్తే ఇబ్బందులపై ఎన్యుమరేటర్లతో ఆరా తీశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వందశాతం సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ వరప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింహులు ఉన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతి

బాన్సువాడ టౌన్, నవంబర్ 13 : పాత బాన్సువాడలోని 8వ వార్డుకు చెందిన దళితులు తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తారన్న ఆశతో ఉన్న ఇండ్లను కూల్చి కిరాయి ఇండ్లల్లో ఉంటున్నామన్నారు. తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.

క్రాప్ బుకింగ్ పంటల వివరాల సేకరణ

నస్రుల్లాబాద్, నవంబర్ 13 : బీర్కూర్ మండలంలో క్రాప్ బుకింగ్ పేరిట వానకాలం పంటల వివరాలను నమోదు చేశారు. ఎంపిక చేసిన సర్వే నంబరు పొలాల్లో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ప్రస్తుతం పంట పరిస్థితులు పరిశీలించి వివరాలను నమోదు చేసి సెల్ఫీ దిగి క్రాప్ బుకింగ్ మొబైల్ యాప్‌లో నమోదు చేశారు.

వైభవంగా ఆకాశదీపోత్సవం

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్ గ్రామ శివారులో కొలువుదీరిన సర్వతీమాతా ఆలయంలో 11వ రోజు కార్తీక బుధవారం సందర్భంగా భక్తులు ఆకాశదీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దత్తాద్రిశర్మ, విజయపాండే ఆధ్వర్యంలో ఆకాశ కార్తీక దీపాన్ని వేద మంత్రోచ్చరణాల మధ్య వెలిగించారు. అనంతరం అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్దాగౌడ్, రోండ్ల నారాయణరెడ్డి, మహేశ్, రాములు పాల్గొన్నారు.

తులసీ నారాయణుల కల్యాణోత్సవం..

కామారెడ్డి రూరల్, నవంబర్ 13 : కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారులో ఉన్న శ్రీసాయి ప్రేమ మందిరంలో బుధవారం తులసీ నారాయణుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వేదపండితులు గంగారాం, ఆంజనేయ శర్మ, సంతోష్‌శర్మ, సందీప్ పాండే, సందీప్ ప్రసాద్ శర్మ, ఆలయ అర్చకుడు మని సదానంద్, ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు మంజుల-విజయ్‌కుమార్ దంపతులు, కమిటీ ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, లక్ష్మీపతి, మల్లయ్య, భక్తులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కామారెడ్డి, నవంబర్ 13 : గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఆర్సీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్‌తో సమన్వయం చేసుకొని ఒక రోజు ముందుగానే పూర్తి చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫోన్లకు అనుమతి లేదని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మ, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఆర్సీవో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అధికారులు

రైతుల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

లింగంపేట(తాడ్వాయి), నవంబర్ 13 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించాలని సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం తూకం వేసిన వెంటను రైమిల్‌కు తరలించాలని చెప్పారు. రెండు, మూడు రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి, తహసీల్దార్ రహీముద్దీన్, సీఈవో నర్సింహులుతోపాటు రైతులు ఉన్నారు.

తప్పులు లేకుండా సర్వేను నిర్వహించాలి

ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యజమాని నుంచి సేకరించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, ఎంపీవో సబిత, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

కొనసాగుతున్న జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

బాన్సువాడ రూరల్, నవంబర్ 13 : బాన్సువాడ మండలం బోర్లం క్యాంప్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 11 నుంచి నిర్వహిస్తున్న జోనల్‌స్థాయి క్రీడా పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. బుధవారం అండర్-14, 17, 19 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. క్రీడా పోటీలు నేటితో ముగియనున్నాయి. ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్లు జోనల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మకుమారి తెలిపారు. జోనల్‌లోని కామారెడ్డి, సిద్దిపేట్ జిల్లాల్లోని 15 గురుకుల పాఠశాలలకు చెందిన 1,270 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. క్రీడా పోటీలను జోనల్ అధికారిణి ప్రత్యూష, డీసీవో నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ రమాదేవి, పర్యవేక్షిస్తున్నారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 13 : ప్రభుత్వం గ్రంథాలయం శాశ్వత భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక గ్రంథాలయాన్ని బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పాఠకులతో మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కామారెడ్డి, నవంబర్ 13 : నేటి నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో పాఠకులు, సభ్యులు, గ్రంథాలయ అభిమానులు, విద్యావేత్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి స్కూల్ నుంచి ప్రతి పోటీకి ఐదుగురు విద్యార్థులను పంపాలని సూచించారు.

బిల్లులు వెంటనే విడుదల చేయాలి

కామారెడ్డి, నవంబర్ 13 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్‌రావు డీఈవో రాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో చాలా వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉండడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కామారెడ్డిలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి/మాచారెడ్డి/భిక్కనూరు/రాజంపేట్/రామారెడ్డి, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలోని మండలాల వారీగా 288 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా, ఎక్స్‌రోడ్, పాల్వంచ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటారమణారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. రాజంపేటలోని ఎంపీడీవో కార్యాలయం, రామారెడ్డి మండలం అన్నారంలో, బీబీపేట, భిక్కనూరులోని రైతు వేదికల్లో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి పంపిణీ చేశారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటుకు సర్వే

పైప్‌లైన్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రమేశ్

బాన్సువాడ రూరల్, నవంబర్ 13 : బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపులో నూతనంగా ఏర్పడిన దుర్గమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం కోసం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రమేశ్ బుధవారం కాలనీలో పర్యటించారు. పైప్‌లైన్ నిర్మాణం కోసం కావాల్సిన నిధులకు ఎస్టిమేషన్ వేయాలని ఈఈ రమేశ్ అధికారులను ఆదేశించారు. కాలనీలో నూతనంగా 50 నూతన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న కుటుంబాలకు తాగునీరు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. కాలనీలో పైప్‌లైన్ వేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడంతో అధికారులు కాలనీలో పర్యటించారు. కొలతలు తీసుకొని పనుల నివేదికను సిద్ధం చేస్తామని ఈఈ తెలిపారు. వారి వెంట గ్రామస్తులు సంజీవ్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, హాజీమీయ తదితరులు ఉన్నారు.

మెరుగైన విద్య అందించాలి

పెద్దకొడప్‌గల్, నవంబర్ 13 : పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈవో దేవీసింగ్ తెలిపారు. పిట్లం మండలంలోని మద్దెల్ చెరువు, బండపల్లి పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల ప్రగతి, హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మేటివ్-1కి సంబంధించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుంక్యా, మధుసూదన్, హన్మాండ్లు, లావణ్య, జ్యోతి, సాయిలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public, Banks and Financial Institutions are here by informed that Sri Vijay Deshai, S/o. Sri Shankar Deshai, Age: 39 years , Occ.: Agriculture, Rio. Katepally Village, Mandal Peddakodapgal, Dist. Kamareddy, applicant herein, have approached My client ie. **PROTIUM FINANCE LIMITED**, Nizamabad Branch for sanction of Housing Loan etc, offering below mentioned schedule of property as collateral security, but they are unable to produce the 1 link document to their property i.e. Regd. Sale Deed Doc. No. 391/2014, C.S. No. 398/2014, dt: 06-03-2014 at SRO Bhichkonda executed Sri Mohammad Yousuf Ali, S/o. Sri Mohammad Abbas Ali, in favour of Sri Shaik Azeem, S/o. Sri Shaik Khaseem and has been lost by the applicant, applicant complained to Police Department, Government of Telangana through Mee Seva, dt: 25-09-2024 and obtained Search Certificate,Vide No. 1520021024122325962 6, dt: 02-10-2024, issued by the SHO Pitlam, dt: 09-11-2023.

Therefore, call upon General Public, Banks and Financial Institutions, etc, are having any objections/ charge on the said property, approached relevant documents to the undersigned within **7 days** of this publication, if any objections raised thereafter will not entertained and My client will proceed with proposed Housing loan by creating charge over the below mentioned property. Further the applicant while obtaining loan intend to offer the certified copies of the same, along with other documents to the **PROTIUM FINANCE LIMITED**, Nizamabad Branch.

SCHEDULE PROPERTY

The Open Plot, Lies in Sy. No. 258/^C, admeasuring 40'-00" X 60'-00" (2480.00) Sq.fts, OR (275.55) Sq.yds, Situated at PEDDAKODAPGAL VILLAGE and Mandal, District Kamareddy, within the Grampanchayat limits of Peddakodapgal Village, Regn. Sub. Dist. Bichkonda and Regn. Dist. Nizamabad.

AS BOUNDED BY : **NORTH :** Open Place of Mohammad Yousuf , **SOUTH :** Open Place of Chippa Pandari **EAST :**Open Place of Jafar Sha,**WEST:** 6-0 Wide Road.

Sd/- K. NAGESH,Advocate
H.No :3-3-387/2b,
Gayathri Nagar, Nizamabad.

ముగిసిన త్రయాహ్నిక ఉత్సవాలు

విఠలేశ్వర ఆలయంలో హారతులిస్తున్న మహిళా భక్తులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: ప్రతి ఏడాది కార్తీక మాసంలో జరిగే రుక్మిణీ పాండురంగని ఉత్సవాలు బుధవారంతో సంపూర్ణమైనట్లు వేదపండితుడు ప్రణయ్‌జోషి తెలిపారు. పట్టణంలోని విఠలేశ్వర మందిరంలో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథులననుసరించి నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలు సంపూర్ణమయ్యాయన్నారు. ప్రతి ఏడాదిలాగే ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయన్నారు. ద్వాదశి సందర్భంగా ఉదయం 5గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, కాగడహారతి, షోడశోపచారపూజ, అష్టోత్తర శతనామావళి, విఠలేశ్వర రుక్మిణీ కల్యాణ శ్రవణం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిశాయని ఆయన పేర్కొన్నారు

విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఈశ్వరీబాయి విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు మినీ ట్యాంకుబండ్‌పై సమాజ సేవకురాలు, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి బుధవారం మాజీ మంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు స్థలాన్ని పరిశీలించారు. మినీ ట్యాంకుబండ్‌పై తెలంగాణ సమాజానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, నాయకులు సామెల్, ఊషాగౌడ్, అరీఫ్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: ఎల్లారెడ్డి పట్టణంలోని రెండో వార్డులో బుధవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే టీయూఎఫ్ఐడీసీ ప్రత్యేక నిధులను మంజూరు చేయించి డ్రైనేజీ పనులతోపాటు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, వినోద్‌గౌడ్, సాయిబాబా, సామెల్, తిరుపతి పాల్గొన్నారు.

నీటిపారుదల అధికారులతో సమావేశం..

పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమావేశం నిర్వహించారు.

నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

కాళేశ్వరం ప్యాకేజీ 22 పనులపై రివ్యూ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పలు శంకు స్థాపనలు..

లింగంపేట(తాడ్వాయి), నవంబర్ 13: తాడ్వాయి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పర్యటించారు. సోమారం గ్రామం నుంచి బసన్నపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.80 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. చిట్యాల గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కాగా నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసి తాడ్వాయి, రాజంపేట మండలాల్లోని పలు గ్రామాలకు లో వోల్టేజీ సమస్య పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో చాకలి మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠాపన, బోనాల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేద వాహిని విద్యానికేతన్ పాఠశాల మూసివేత

బిచ్కుంద, నవంబర్ 13: జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో వేద వాహిని విద్యానికేతన్ పాఠశాల ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కారణంగా కలెక్టర్, డీఈవో ఆదేశానుసారం పాఠశాలను మూసి వేశామని ఎంఈవో తిరుపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా నోటీసును జారీ చేసి బుధవారం పాఠశాల గేటుకు అతికించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులను పాఠశాలకు పంపరాదని, విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో గాని ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలోగాని చేర్పించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏడీఏ

లింగంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ రత్న

లింగంపేట, నవంబర్13: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఏడీఏ రత్న బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం కేంద్రానికి ఇప్పటి వరకూ రైతులు తీసుకువచ్చిన ధాన్యం వివరాలు, తూకం వేసిన ధాన్యం వివరాలు, ట్యాబ్‌లో నమోదు చేసిన రైతుల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఏడీఏవెంట మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్, ఏఈవో మధుసూదన్, రైతులు ఉన్నారు.

విత్తనాల శాంపిళ్ల సేకరణ

లింగంపేట, నవంబర్13: మండల కేంద్రంలోని విత్తన విక్రయ దుకాణాల నుంచి విత్తనాల శాంపిళ్లు సేకరించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ బుధవారం తెలిపారు. యాసంగిలో రైతులకు విక్రయించడానికి తీసుకువచ్చిన ధాన్యం విత్తనాల శాంపిళ్లు సేకరించామన్నారు. విత్తనాలు సరఫరా చేసిన కంపెనీ, ధాన్యం రకం వివరాలు సేకరించామని చెప్పారు. సేకరించిన విత్తనాల శాంపిళ్లను పరీక్షల నిమిత్తం వ్యవసాయ శాఖ ల్యాబ్‌కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట విత్తన విక్రయ దుకాణాల యజమానులు ఉన్నారు.

మహిళ పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

రామారెడ్డి, నవంబర్13: మండల కేంద్రంలో ఇటీవల వ్యవసాయ పొలం గొడవలో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని బుధవారం రిమాండ్‌కు తరలించామని రామారెడ్డి ఎస్సై నరేశ్ తెలిపారు. ల్యాగల మహిపాల్, ల్యాగల ప్రసాద్ పొలం పక్కన కర్రె నాగరాజు, కర్రె శ్రీనివాస్ పొలం ఉన్నది. పొలం విషయంలో గొడవపడి ల్యాగల లక్ష్మీనర్సవ్వపై కర్రె నాగరాజు దాడి చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నాగరాజును రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

చెరువులో దూకి ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

పెద్దకొడప్‌గల్, నవంబర్ 13 : చెరువులో దూకి ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం పిట్లం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పత్తి కాంతయ్య (45) ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేసేవాడు. కొంత కాలం నుంచి తాగుడుకు బానిసై డబ్బుల విషయంలో భార్యతో గొడవపడి క్షణికావేశంలో మారేడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పత్తి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపిక

పాలక వర్గానికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

బిచ్కుంద, నవంబర్ 13: బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దొడ్ల కవితా ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా కొంగల శంకర్‌ను ఎంపిక చేసి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు క్యాంపు కార్యాలయంలో అందజేసి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారిని అర్చనకు సన్మానం

పెద్దకొడప్‌గల్, నవంబర్ 13: మండలంలోని వడ్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థిని అర్చనను ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కె.ధర్మేందర్ మాట్లాడుతూ..కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో అక్టోబర్ 29న నిర్వహించిన అండర్-14 జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో అర్చన షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటుందన్నారు.

జూదరుల అరెస్టు

రామారెడ్డి నవంబర్13 : మండల కేంద్రంలో పేకాడుతున్న వారిని అరెస్టు చేసిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ నివాస గృహంలో పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను రెడ్‌హ్యాండెట్‌గా పట్టుకొని వారి వద్ద నుంచి 7 సెల్‌ఫోన్లు, రూ. 2,690 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేశామని ఎస్సై నరేశ్ తెలిపారు.

ఫిజియోథెరపీకి తప్పకుండా రావాలి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 13: భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరానికి దివ్యాంగ చిన్నారులను తప్పకుండా తీసుకురావాలని వైద్యుడు అరుణ్‌కుమార్ సూచించారు. శిబిరానికి రావడం వల్ల చిన్నారులకు వ్యాయామ వైద్యం అందిస్తామన్నారు. దీనివల్ల శారీరక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన శిబిరంలో 8మంది ద